# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 30
జూన్ 2024 , పేజీలు 06


### జాప్యం లేకుండా

## ధరణి దరఖాస్తుల పరిష్కారం

### - భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం




హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహశీల్దార్లతో సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, నిషేధిత భూములు, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా, పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణకు సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ దాసరి వేణు (రెవెన్యూ), ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వమండలాధికారులు లోకేశ్వరరావు, కాశబోయిన్ సురేష్ తో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఆన్లైన్ లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మానవ నిత్య జీవితంలో గణాంకాల పాత్ర ముఖ్యమైనది

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్29, సూర్య మేజర్ న్యూస్ :**

మానవ నిత్య జీవితంలో గణాంకాల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, రెండవ పంచవర్ష ప్రణాళికను రూపొందించడంలో ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ ముఖ్య పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రొ? ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతి







సందర్భంగా నిర్వహించిన 18వ జాతీయ గణాంక దినోత్సవ వేడుకలకు ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీంతో కలిసి హాజరై జిల్లా గణాంక దర్శిని-2022-23, మండల గణాంక దర్శిని పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ నిత్య జీవితంలో గణాంకాల పాత్ర ముఖ్యమైనదని, 2వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో ప్రశాంత చంద్ర మహలనోబిస్ ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో మండల స్థాయిలో మండల గణాంక అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఉప గణాంక అధికారులు, జిల్లా స్థాయిలో ముఖ్య ప్రణాళిక అధికారి పాత్ర ఉంటుందని, జిల్లా అభివృద్ధి కొరకు రూపొందించిన ప్రణాళికలను సంబంధిత శాఖల అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గణాంక అధికారులు బి.రాజేందర్, ఎ.ఆర్.కె. మూర్తి, ఎన్.పాపయ్య, బి. సురేష్, ఎం.అనురాధ, రిటైర్డ్ ప్రిన్సిపల్ దాదా సలాం, మండల ప్రణాళిక, గణాంక అధికారులు వేణు, శ్రీనివాస్, సంబంధిత అధికారులు, కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, జిల్లాల వారీగా ధరణి దరఖాస్తులు, ఇప్పటివరకు పూర్తి అయినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్లతో ప్రత్యేక కార్యదర్శి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలాల వారీగా వచ్చిన ధరణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు, తహసీల్దార్, ఆర్డిఓ స్థాయిలలో పరిష్కరించినవి, తదితర అంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఈడీఎం నదీం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్క పర్యటన సభ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**కాగజ్ నగర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
ఈ నెల 30వ తేదీన సిర్పూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క పర్యటనను పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, సిర్పూర్ నియోజకవర్గ ఇంఛార్జి రావి శ్రీనివాస్‌లు పర్యటన సభ స్థలాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల ఏర్పట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో చేపడుతున్న పనులపై పార్టీ శ్రేణెలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వార్ల తిరుపతి, డైరెక్టర్ మైలారపు మురళీతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలు అపరిశుభ్రం- పాములకు ఆవాసం

**బోథ్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**





మండలంలో ఈ మద్య కురిసిన వర్షాల వల్ల బోథ్ పట్టణంలోని సాయి నగర్ ప్రాంతం అంతా గడ్డి, పిచ్చిమొక్కలు, బురద, మురికి నీటి నిల్వల కారణం చేత అస్తవ్యస్తం ఐయ్యిందని, ప్రజలు రోడ్డు, డ్రైనేజి వ్యవస్థ బాగా లేక అనేక ఇబ్బందులకు గురి అవుతు న్నారని, ఇండ్ల లోకి పాములు, తేళ్లు వస్తున్నాయని, ఇది వర్షకాలం కావున ఈగలు , దోమలు , పెరిగి టై ఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, వంటి అంటూ వ్యాదులు పెరిగి ప్రాణాంతక వ్యాదులు వచ్చే ప్రమాదం ఉంద ,అలాగే పాముల బెండద కూడ విపరీతంగ ఉందని ఒకేరోజు పదుల సంఖ్యలో పాములు కనిపించడం అందరు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి రోడ్లను,మురికికాలువలను బాగుచేసి,గడ్డి పిచ్చిమొక్కలను తొలగించేలా చూసి, మురికి నీరు ఇండ్లలోకి రాకుండా, నీళ్లు ఎక్కడ నిల్వ లేకుండా పనులు చేపట్టాలని, శానిటైజేషన్ చేయాలలని సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్, సాయినగర్ ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎంపీ రాథోడ్ రమేష్‌కు నివాళులర్పించిన కొండూరు గంగాధర్

**తలమడుగు,జూన్29, సుర్య మేజర్ న్యూస్**



మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే హుటా హుటిన తరలి వెళ్లి రాథోడ్ రమేష్ పార్థివదేహానికి తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ శనివారం నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన నాకు మంచి మిత్రుడు అని అందరితో స్నేహశీలిగా ఉంటూ అదిలాబాద్ జిల్లాలో ఎంపీగా ఎమ్మెల్యే గా జడ్పీ చైర్మన్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఈరోజు ఆయన మన నుండి దూరం కావడం చాలా బాధగా ఉందని తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ కన్నీటి వీడ్కోలు పలికారు.

## జైనూర్ లో ఇదురుగాలితో భారీ వర్షం

**జైనూర్ జూన్29 సూర్య మేజర్ న్యూస్**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కేంద్రంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. శనివారం ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై ఉండి ఒక్కసారిగా భారీ వర్షం పడుతుండడంతో వివధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన గ్రామస్తులు ఎక్కడివారు అక్కడే ఇరుక్కుపోయారు. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. మండలం కేంద్రంలో గాలి వాన భీభత్సంతో చెట్టులు ఇళ్ళు ధ్వంసమయ్యాయి. ఈదురు గాలులకు నివాసాలపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఫలితంగా వర్షానికి ఇళ్లలోని సరుకులు తడిసిపోయి నివాసితులు ఇబ్బందుల పాలయ్యారు.

## క్రాప్ లోన్ రెన్యువల్ చేసిన చేయకున్నా రూ.2 రుణమాఫీ పక్కరైతులు కంగారు పడొద్దు

**తలమడుగు,జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తలమడుగు చైర్మన్




ముడుపు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో తలమడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా గురించి ప్రత్యేక మహాసభను ఏర్పాటు చేసి రైతులకు తగు సూచనలు అందించారు అదేవిధంగా రైతుల దగ్గర్నుంచి సలహాలను,సందేహాలను తెలుసుకొని అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా డిసిఓ మోహన్, జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సందేహం లేకుండా గుణాలు కల్పించే ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు జడ్పీ చైర్మన్ లకు ప్రభుత్వ ఉద్యోగులకు ధనికులకు ఎక్కువ డబ్బు ఉంటుంది కళ్ళకు కాకుండా రైతు భరోసా పేదవారిని చూసి రైతన్నలకు రూ. 15000 చేయూతగా రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. తలమడుగు రైతు ధనం రెడ్డి ఆయన సందేహాన్ని చెప్పడం జరిగింది ఏమంటే గత రెండు మూడు నెలలుగా రైతులు బ్యాంకులతో క్రాప్ లోన్ లు కట్టుకోవడం జరిగింది ఆ కట్టుకున్న వారికి రూ. 2 రుణమాఫీ అవుతుందో కాదో కట్టని వారికి అవుతుందో కాదో అనే భయం లో రైతులు ఉన్నారని ఆయన తెలిపారు దానికి స్టేజి పైన అన్న ముఖ్య నేతలు అలాంటి కంగారు పడ్డదని లబ్ధిదారులందరికీ రుణమాఫీ అవుతుందని రైతులు ఆనందంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి డి సి ఓ మోహన్ డైరెక్టర్ పెందుర్ వనమాల సీఈఓ శ్రీనివాస్ ఆయా పార్టీల నాయకులు రైతులు తదితరున్నారు.

## జిఎం కార్యాలయంలో సందర్శకుల కోసం నూతన గది ప్రారంభోత్సవం

**శ్రీరాంపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో నూతన సందర్శకుల కోసం శనివారం రోజున గదిని ప్రారంభించిన జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయం కు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి సౌకర్యార్థం కోసం కార్యాలయంలో నూతన గది నిర్మించడం జరిగిందని, ఉద్యోగుల సౌకర్యార్థం సమస్త అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగా సుమారు 5 లక్షల రూపాయల ఖర్చుతో ఈ నూతన సందర్శకుల గదిని నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ ప్రాంత రైతులతో అధికారుల ముఖాముఖి, సలహాలు సూచనలు స్వీకరించిన అధికారులు

**బోథ్, జూన్ 29,సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకాన్ని, పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచే సలహాలు సూచనలు తీసుకుంటున్న సందర్భంగా బోథ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు నందు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్ లు



మాట్లాడుతూ రైతులకు న్యాయంగా చెందవలసిన నిధులు పక్కదారి పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని రైతాంగంకి మరింత చేరువ కావడానికి అధునాతన వ్యవసాయ పద్ధతులు అవలంబించడానికి ప్రతి రైతుకు ఎకరానికి 15 వేల రూపాయలు రైతుకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకం ద్వారా అందిస్తామని తెలిపారు, అలాగే రేషన్ కార్డు ప్రమాణికం కాకుండా వ్యవసాయ పాస్ పుస్తకాలు కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వచ్చే విధంగా మార్గదర్శకాలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో వరి రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించినట్టుగానే ఆదిలాబాద్ జిల్లా రైతులకు కూడా ప్రత్యేక పరిస్థితుల రీత్యా పత్తి పంటకు ఎంఎస్పీతోపాటు 500 రూపాయల బోనస్ ప్రకటించాలని జెడిఎ పుల్లయ్యకు వినతి పత్రం అందించి కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఈ ప్రాంత రైతులు కోరారు. మెజారిటీ రైతులు మాట్లాడుతూ పది ఎకరాల వరకు ఎటువంటి షరతులు లేకుండా సాగు భూములకు రైతు భరోసా పథకాన్ని అందించాలని సూచించారు, ఖారాబ్ పుటాన్ మినహాయించి వ్యవసాయేతర పనులకు (ప్లాట్ల రూపంలో ఉన్న, పెట్రోల్ బంకులు, వెంచర్లు, కార్పొరేట్ సంస్థలకు లీజుకు ఇచ్చిన భూములు) వినియోగిస్తున్న భూములకు రైతు భరోసా పథకాన్ని నిలుపుదల చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ పుల్లయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అరుణ , సహకార సంఘం అధ్యక్షులు కదం ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి సహకార సంఘం డైరెక్టర్ లు గొర్ల రాజు,ద్యాగల నారాయన,లోలపు పోశెట్టి,ఇదాపు మనోహర్,చాట్ల ఉమేష్, కోల రాజేశ్వర్, సహకార సంఘం సీఈఓ గోలి స్వామి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై సలహాలు

**నేరడిగొండ, జూన్29,సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు రైతు భరోసా లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. శనివారం రోజున మండలంలోని కుమారి గ్రామ ప్రాథమిక సహకార సంఘము చైర్మన్ ఆధ్వర్యంలో రైతు భరోసా రైతు బంధు పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా పై రైతులకు సలహాలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్,జిల్లా ఎడి పుల్లయ్య ఏఈఓ అరుణ అపర్ణ మాజీ సర్పంచ్ రాజు సిఈఓ ప్రవీణ్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



### కేరళ, గౌతం మాడల్ పాఠశాల
## పుస్తకాలు సీజ్ చేసిన అధికారులు



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు ,బ్యాగులు అమ్ముతున్న గౌతమ్ మోడల్ స్కూల్ మరియు కేరళ స్కూల్ పాఠశాలల్లో మండల



విద్యాధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు సంతోష్ పాఠశాలలోని పుస్తకాలను ఏబీవీపీ నాయకుల సమక్షంలో ఒక రూములో భద్రపరచి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి హిందూ విభాగ్ ఎస్వీఎస్ కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, డ్రెస్సులు అమ్ముతున్న కేరళ స్కూల్ , గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాల లోని పుస్తకాలను ఈ రోజున మండల విద్యాధికారుల ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగిందన్నారు. ఖానాపూర్ పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలను అమ్ముతూ నిరుపేదలైన విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ధరలను వసూలు చేస్తున్నారు అని అన్నారు . అదే విధంగా పాఠశాలలోనీ ఈ ప్రైవేట్ దందాపై ఖచ్చితంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులకు ఏబీవీపీ నాయకులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలపై ఇకనైనా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో శివతోపాటు సన్నీ లక్ష్మణ్, భూమేష్ తరుణ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాంపూర్ ఏరియా
## బిఎంఎస్ నూతన కమిటీ ఏర్పాటు

**శ్రీరాంపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా సర్వసభ్య జనరల్ బాడీ సమావేశం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేయగ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆడిటర్ మంద రమాకాంత్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగ ఏరియా నూతన కమిటీ ని ఎన్నుకోవడం జర్గింది. శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులుగా నాతాడి శ్రీధర్ రెడ్డి, ఏరియా కార్యదర్శిగా కట్ట ఈశ్వర చారి, సంయుక్త కార్యదర్శులుగా రామగిరి పురుషోత్తమ చారి. బోయిని మల్లయ్య. బొంపల్లి రమేష్,సతీష్ ఎస్అండ్ పిసి. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం స్వామి,పి సతీష్,జెల్లా తిరుపతి,అజ్మీర గణేష్ ,మంద కమలాకర్, గంట శ్రీకాంత్, జి. శ్రీకాంత్ ట్రెజరర్, ఆఫీస్ సెక్రటరీ దొంతుల రాజేంద్రప్రసాద్ ఎన్నికైనారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లైసెట్టి కమలాకర్, జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు చాట్ల అశోక్, కాసెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




### టీబీజీకేస్ జనరల్ సెక్రటరీగా సురేందర్ రెడ్డి ఎన్నిక

**శ్రీరాంపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీగా కేతిరెడ్డి సురేందర్ రెడ్డిని శనివారం టీబీజీకేఎస్ అధిష్టానం నియమించింది. సురేందర్ రెడ్డి 2015-2023 సంవత్సరంలో ఏరియా గుర్తింపు కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ గా, ఏడు సంవత్సరాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీగా వివిధ హోదాలలో సింగరేణి కార్మికులకు స్థానిక ప్రజలకు క్రీడాకారులకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ చురుకైన పాత్ర పోషించినారు.

### గోండు గూడ గిరిజనులు
## వర్సెస్ అటవీ అధికారులు

**కడెం,జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట్,రాంపూర్ పునరావాస గ్రామాల గిరిజనుల సాగు కొరకు అటవీశాఖ కేటాయించిన పెద్దూర్ బీట్ పరిధిలోని 851 కంపార్ట్ మెంట్ నెంబర్లో గల 265 ఎకరాల వ్యవసాయ భూమిలో నచ్చన్ ఎల్లాపూర్ గొండ్ గూడ గిరిజనులు విత్తనాలు వేస్తుండగా శనివారం రోజున



అటవీ అధికారులు అడ్డుకున్నారు. అయితే నచ్చన్ ఎల్లాపూర్ గొండ్ గూడ గిరిజనులు గతంలో ఇక్కడ కొంత భూమిలో పోడు వ్యవసాయం కొరకు చెట్లు కొట్టుకోగా కేసులు సైతం అయ్యాయని అట్టి భూమి తమ 20 కుటుంబాలకు కుటుంబానికి ఎకరం భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇదే మా భూమిలో వ్యవసాయం చేస్తామంటూ మక్కా విత్తనాలు పెట్టారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్డిఓ రత్న కళ్యాణి,ఎఫ్ఆర్ఓ అనిత,సిఐ సైదారావు,తాసిల్దార్ సుజాత రెడ్డి,ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సంబంధిత గిరిజనులతో మాట్లాడి సర్ది చెప్పే ప్రయత్నం చేసిన చర్చలు ఫలించలేవు. తమకు భూమి కేటాయించే వరకు ఇక్కడే వ్యవసాయం చేస్తామంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### పదవి విరమణ పొందుతున్న అధికారికి సన్మానం

**శ్రీరాంపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఓ టు జి ఎం వి పురుషోత్తమ రెడ్డి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి తన కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ 42 సంవత్సరాల 5 నెలల సుదీర్ఘ సర్వీస్ చేసిన వి పురుషోత్తమ రెడ్డి అభినందనీయులని, సింగరేణి సంస్థ అభివృద్ధిలో వారు చేసిన కృషి కొనియడదగినదని వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలని అలాగే వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సీఎంఓఏ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఎస్ఆర్పీఓసి గని ప్రాజెక్ట్ అధికారి .శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, ఏరియా సర్వే అధికారి వెంకటేశం, పర్చేజ్ ఎస్ ఈ చంద్రశేఖర్, కార్యాలయ పీట్ కార్యదర్శి రామ్ చందర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ధర్మాజీపేట్ చెరువును
## పరిశీలించిన అదనపు కలెక్టర్



**కడెం,జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ ఊర చెరువు అక్రమ పట్టాలు చేసుకున్నారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శనివారం గ్రామ ఊర చెరువు కబ్జా ప్రాంతాన్ని పరిశీలించి గ్రామస్తుల నుండి చెరువు కబ్జా పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు వెంటనే స్పందించి మండల తాసిల్దార్ సుజాత రెడ్డికి ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో గ్రామ ఊర చెరువుకు సంబంధించిన హద్దుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టాల పేరుతో ఊర చెరువును ఆక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండలాధికారులు,గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శ్రావణపల్లి బొగ్గు బ్లాకు ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రధాని దిష్టి బొమ్మ దహనం

**బెల్లంపల్లి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ సీ పీ ఎం ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి పట్టణంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టేకులబస్తి లోని సిపిఎం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ మెయిన్ బజార్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు



కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పైల ఆశయ్య లు మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం దుర్మార్గమైన చర్య సింగరేణిలోని బెల్లంపల్లి ప్రాంతంలో గల శ్రావణపల్లి బొగ్గు బ్లాకు ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించకుండా బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ ప్రైవేటుపరం చేయడం మంచిది కాదు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బ్లాకులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల దేశవ్యాప్తంగా బొగ్గు వల్ల ప్రవేటీకన్నా నిరసిస్తూ సిపిఎం పార్టీపోరాటం చేపడుతుందన్నారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంఖ్య రవి జిల్లా కార్యవర్గ సభ్యులు గోమాస ప్రకాష్, కె అశోక్, సిపిఎం టౌన్ సెక్రటరీ అబ్బోజు రమణ నాయకులు దుంపల రంజిత్ కుమార్, దాగం శ్రీకాంత్, దేవదాస్ తిరుపతి సజీవన్ మనోహర్, సంకీర్తన్ ,రాజ్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతకు కాసిపేట ఉద్యోగుల సన్మానం

**బెల్లంపల్లి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బన్న లక్ష్మణ్ దాస్ కు కాసిపేట గని ఉద్యోగులు అధికారులు,యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. సామాజిక కార్యకర్తగా,విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణ అంశాలపై కృషి చేసినందుకు గాను బన్న లక్ష్మణ్ దాస్ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డ్ కు ఎంపికచేయడం జరిగింది సింగరేణి ఉద్యోగం చేస్తూనే గత 25 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు ఆర్థికంగా సహకారాన్ని అందించారు. ఉచితంగా పుస్తకాల పంపిణీ,మొక్కలను నాటడం తోపాటు అనేక సామాజిక అంశాలపై పనిచేయడం మొదటి నుంచి అలవాటు చేసుకున్నారని ఏ డి సి బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ అన్నారు.

జిల్లా సమగ్ర సమాచారాన్ని

# ప్రజలకు తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 జూన్ సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా సమగ్ర సమాచారాన్ని అధికారులు ప్రజలకు చేరువచేయాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా సమగ్ర గణాంక హ్యాండ్ బుక్కి, ఇంఛార్జి ముఖ్య ప్రణాళికా అధికారి పాపయ్యతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. హ్యాండ్బుక్లో ఉన్న వివరాలను, సమాచారాన్ని అధికారులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని తెలిపారు. జిల్లా పూర్తి సమాచారాన్ని హ్యాండ్ బుక్ లో పొందుపరచాలన్నారు. వాతావరణ వివరాలను ప్రతిరోజు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్, మండలాల గణాంక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేపల పెంపకం లాభదాయకం

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 జూన్ సూర్య మేజర్ న్యూస్**

చేపల పెంపకం ద్వారా మంచి లాభాలను పొందవచ్చునని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత



కార్యాలయాల భవన సముదాయంలోగల సమావేశ మందిరంలో నిర్వహించిన మత్స్యకారుల అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, అడిషనల్ డీఆర్డీవో రామకృష్ణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, ఇంఛార్జి జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు త్రివేణి, కన్సల్టెంట్ ఉదయ్ కిషోర్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలు ఉపయోగించుకుని చేపల పెంపకం చేపట్టడం ద్వారా గొప్ప లాభాలను పొందవచ్చునని తెలిపారు. చేపల సాగుకు 2 ఎకరాల స్థలం, బోర్ సదుపాయం వుండాలని అన్నారు. నేడు వస్తున్న నూతన టెక్నాలజీ ద్వారా ఇంటి మిద్దెలపై, వ్యవసాయ క్షేత్రాల్లోనూ ప్రత్యేకంగా ట్యాంకులు ఏర్పాటు చేసి కూడా సాగుచేయవచ్చునని అన్నారు. చేపల పెంపకానికి 5 లక్షల పెట్టుబడి, 4 గుంటల స్థలం, సంవత్సరానికి 3 పంటలు, 2 లక్షల ఆదాయం, ఒక రైతుకి లబ్ధి చేకూరుతుందని అన్నారు. దీనినే 5, 4, 3, 2, 1 గా సూత్రీకరించి తెలుపుతారని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళాలు వినియోగించుకోవాలని తెలిపారు. వీరి కోసం ప్రభుత్వం ఎన్నో రాయితీలు, సబ్సిడీలు కల్పిస్తుందని తెలిపారు. ఇంటి మిద్దెలపై చేపల సాగు చేపట్టడం ద్వారా తక్కువ ఖర్చుతో లాభాలు పొందవచ్చునన్నారు. చేపల పెంపకంలో విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. మార్కెటింగ్ కూడా సులభంగా చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే చేపల పెంపకానికి ఉపయోగించిన నీరు మొక్కలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందని, యూరియా తక్కువ మోతాదులో అందిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మికులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వారు →

ధరణి పెండింగ్ దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

- సి.సి.ఎల్.ఎ. కమీషనర్ నవీన్ మిట్టల్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ :** ధరణి పోర్టల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సి.సి. ఎల్.ఎ. కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో ధరణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సి.సి.ఎల్.ఎ. కమీషనర్ మాట్లాడుతూ ధరణిలోని వివిధ మాడ్యూల్స్ సమస్యల పరిష్కారం కోసం అందిన దరఖాస్తుల పరిష్కారంపై



ప్రత్యేక దృష్టి సారించాలని వారం రోజులలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 14 రకాల అంశాలతో కూడిన దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, తహశిల్దార్, రాజస్వ మండల అధికారులు, అదనపు కలెక్టర్లు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ఆయా స్థాయి అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దరఖాస్తులు అధిక సంఖ్యలో పెండింగ్ ఉన్నట్లయితే సంబంధిత కారణాలు తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలలో నూతనంగా నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాలలు, కళాశాలలకు స్థల సేకరణ చేయాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 7 వేల 319 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, ప్రతి రోజు దాదాపు 400 దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని, మరో 3 రోజులలో తహశిల్దార్ పరిధిలోని దరఖాస్తులను పూర్తి చేస్తామని తెలిపారు. రాజస్వ మండల అధికారి పరిధిలో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, వారం రోజులలోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో సమీకృత గురుకుల పాఠశాల, కళాశాల కొరకు స్థల సేకరణ నిమిత్తం చెన్నూర్ శాసనసభ నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో సాంఘిక సంక్షేమ పాఠశాల సమీపంలో దాదాపు 20 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని, పూర్తి వివరాలతో నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, కలెక్టరేట్ బి సెక్షన్ పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల

# సేవలు మరువలేనివి

- జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవాలక్ష్మి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్ సభ్యులు జిల్లా అభివృద్ధికి ఎంతో సహకారం




అందించారన్నారు. అధికారులను సమన్వయం చేసుకుని ప్రజాసమస్యలను పరిష్కరించారన్నారు. ఆసిఫాబాద్ జిల్లా ఏర్పడ్డ తరువాత ప్రజలకు మరింత చేరువై ప్రజలకు సేవ చేశారన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాలు సాఫీగా కొనసాగాయన్నారు. అధికారుల సహకారంతో తమ మండలపరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారన్నారు. ప్రజలకు సేవ చేయడానికి పదవే ముఖ్యం కాదన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలన్నారు. జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం కోవ లక్ష్మి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలు జిల్లా పరిషత్ చైర్మన్ గా



పనిచేశారన్నారు. ఆ సమయంలో సభ్యులు, అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి సమస్యలను పరిష్కరించారని తెలిపారు. అనంతరం గౌరవ సభ్యులను జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, జిల్లా పరిషత్ అధికారులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు నాగేశ్వరరావు, జడ్పీటీసీలు అజయ్ కుమార్, చంద్రశేఖర్, సంతోష్, రామారావు, దుర్గతబాయి, సరిత, ఎంపీపీలు, మల్లికార్జున్, విమలాబాయి, శ్రీదేవి, సౌందర్య, మోతీరాం, జిల్లా పరిషత్ ఉపకార్యనిర్వాహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాథోడ్ రమేష్ మృతి పట్ల

# సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులు

**ఖానాపూర్ టౌన్ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ రాథోడ్ రమేష్ మృతి పట్ల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసినారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్, బిజెపి నాయకులు అంకం మహేందర్, గోపాల్ రెడ్డి, ఇనుముల స్వామి, ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో

# పదవీ విరమణ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జూన్ 29, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి అందించడంతో పాటు అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించి, ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల



సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులుగా పని చేసిన డా. వై.రమేష్, జిల్లా మత్స్యశాఖ అధికారిగా పని చేసిన సత్యనారాయణ ల పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమాలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై పదవీ విరమణ పొందిన డా. వై.రమేష్ దంపతులు, సత్యనారాయణ దంపతులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, అర్హత గల వారికి అందించడంలో అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు. పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో బాలిక మృతి

**.. కుటుంబ సభ్యుల నిరసన**

**ముధోల్, జూన్ 29 ,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం ఓ బాలిక మృతి చెందింది. కుటుంబీకులు, బందువులు మాట్లాడుతూ కడుపునొప్పితో కుభీర్ మండల కేంద్రానికి చెందిన పల్లవి(13) అనే బాలికను అక్కడి ఓ ప్రైవేట్ డాక్టర్ సలహాతో భైంసా పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురాగా స్కానింగ్ తీయగా అపెండిసైట్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. వైద్యుడు నిన్న సాయంత్రమే అపరేషన్ చేశారు. నేడు బాలిక మృతి చెందింది. వైద్యుడు నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. బాలిక కుటుంబీకులు బంధువులు ఆసుపత్రి ముందుర గల రోడ్డుపై బైటాయించారు. వైద్యుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ సీఐ రాజిరెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబీకులతో మాట్లాడారు.



## రైతు మహాజన సభను విజయవంతం చేయండి

**ముధోల్,29జూన్,సూర్య మేజర్ న్యూస్**



రైతు మహాజన సభను విజయవంతం చేయాలని పీఏసీఎస్ సీఈవో సాయ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల కేంద్రమైన ముధోల్ లో ఆ దివారం జరిగే మహాజన సభకు పీఎ సీఎస్ అధ్యక్షులు తీగల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతనలో సభను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహాజన సభ ఎజెండా రైతుబంధు పథకంపై రైతులకు పలు సలహాలు సూచనలు అందజేయనున్నారు.ఈ సమావేశాని కి కార్యవర్గ సభ్యులు, సం ఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులకు పెన్నులు బ్యాగులు పంపిణీ



**కుంటాల,29జూన్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అందకూర్ గ్రామానికి చెందిన ముద్దం సుశాంత్ గత సంవత్సరం మృతి చెందాడు.దీంతో శనివారం తన కుమారుడు సుశాంత్ జ్ఞాపకార్థంగా తల్లిదండ్రులు మౌనిక- పురుషోత్తంలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు ,బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన కుమారుడు మృతి చెంది సంవత్సరం కావడంతో జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, బ్యాగులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న

## మాజీ జెడ్పి చైర్ పర్సన్



**ముధోల్, జూన్29 ,సూర్య మేజర్ న్యూస్**

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ శోభ సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అక్కడ తమ మనవడు హరీష్ గౌడ్ కు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## రాథోడ్ రమేష్ మృతిపై ఎమ్మెల్యే సంతాపం

**ముధోల్, జూన్29,సూర్య మేజర్ న్యూస్**



మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆకస్మిక మరణం ఉమ్మడి జిల్లాకు, బీజేపీ పార్టీకు తీరని లోటు అని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీగా ప్రజానీకానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## శేష జీవితం ప్రశాంతంగా గడపాలి



**రామకృష్ణాపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో సుదీర్ఘంగా విధులు నిర్వహించిన కార్మికులు, ఉద్యోగులు పదవి విరమణ అనంతరం తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని రామకృష్ణాపూర్ ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరాజు, మేనేజర్ సుధీర్ లు ఆశించారు. శనివారం మందమర్రి ఏరియాలోని ఆర్కేపి ఓసిపి పై పదవీ విరమణ పొందుతున్న సింగరేణి ఉద్యోగులు అసిస్టెంట్ సూపరింటెండెంట్ మద్దూరి నర్సయ్య, ఈపి ఎలక్ట్రీషన్ గీట్ల రాజిరెడ్డి , ఎంవి డ్రైవర్ సూర్యనారాయణ, పంప్ ఆపరేటర్ అక్కల కిషన్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న కార్మికుల దంపతులకు జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఓసిపి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి చెప్పాల రమేష్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఓసిపి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి చెప్పాల రమేష్ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం సుఖ సంతోషాలతో, స్నేహితులతో, మనువలు, మనుమరాల్లతో ఆనందంగా ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి అధికారులు, కార్మికులు, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాకు 12 నూతన ఎస్డిఎల్ యంత్రాలు

**- ఏరియా జిఎం ఏ మనోహర్**

**మందమర్రి టౌన్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్.**

స్వయం సమృద్ధి సాధించేందుకు మందమర్రి ఏరియాకు 12 నూతన ఎస్డిఎల్ యంత్రాలను సింగరేణి యాజమాన్యం కేటాయించిందని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ ప్రకటించారు. ఏరియాలోని కాసీపేట 2 గనికి నూతనంగా వచ్చిన రెండు ఎస్డిఎల్ యంత్రాలకు శనివారం ఏరియా జిఎం ఏ మనోహర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి యంత్రాలను ప్రారంభించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ భూగర్భ గనులను బలోపేతం చేసేందుకు ఒక్కో ఎస్డిఎల్ యంత్రానికి 52 లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన సింగరేణి యాజమాన్యం, మందమర్రి ఏరియాకు 12 నూతన ఎస్డిఎల్ యంత్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కాసీపేట 2 గనిలో రెండు కొత్త ఎస్డిఎల్ యంత్రాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం ఎనిమిది ఎస్డిఎల్ యంత్రాలు ఏరియాకు చేరుకున్నాయని, ఇందులో నుండి రెండు ఎస్డిఎల్ యంత్రాలను కాసీపేట 2 గనికి కేటాయించమన్నారు. త్వరలోనే మిగతా నాలుగు ఎస్డిఎల్ యంత్రాలు ఏరియాకు త్వరలోనే రావడం జరుగుతుందని తెలిపారు. నూతన ఎస్డిఎల్ యంత్రాలతో రక్షణతో కూడిన అధిక ఉత్పత్తిని సాధించి భూగర్భ గనులను అగ్రగామిగా నిలుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాసీపేట గ్రూప్ ఏజెంట్ రాందాసు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా నాణ్యమైన విద్య బోధన

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. ఈ నెల 30వ తేదీన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లాలోని సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాలలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ప్రారంభించనున్న నేపథ్యంలో శనివారం ఆయా విద్యాలయాలను జిల్లా పంచాయతీ అధికారితో కలిసి సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని సిర్పూర్ (యు),లింగాపూర్ మండలాలలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత చేరువలో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి చే విద్యాలయాలు ప్రారంభించనున్నందున అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, మండల పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరామణ పొందుతున్న

## సబ్ ఇన్స్పెక్టర్‌కి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

**నిర్మల్ జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖలో సెప్టెంబర్ 1989 నుండి అనగా 34 సం,,లుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న తుంగేన మోహన్ రావు లోకేశ్వరం పోలీస్ స్టేషన్ నందు ఎస్.ఎచ్.ఒగా విధులు నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పూలమాల వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అంధించడము జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మోహన రావు తన 34 సంవత్సరాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని విదుల్లో మంచి పేరు ప్రక్యాతులు సంపాదించుకున్నారు పోలీస్ కానిస్టేబుల్‌గా ఉన్నప్పుడు తను చేయవలసిన ప్రతి ఒక్క విధులను నిక్కచ్చిగా నిర్వహించారని అన్నారు. తన సర్వీస్ చివరిలో ఎస్ హెచ్ ఒగా లోకేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఎంతో మన్ననతో విదులు నిర్వహించారు. తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని అన్నారు.ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు.మోహన్ రావు మాట్లాడుతూ ఎస్పి నిజామాబాదు నుండి గత సంవత్సరం జూలై లో నిర్మల్ కి వచ్చాను. ఎస్పి నా సర్వీస్ చివరి రోజుల్లో నాకు ఎస్ హె ఒ గా లోకేశ్వరం పోలీస్ స్టేషన్ బాధ్యతలు అప్పగించారు. ఒక కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించిన నాకు ఎస్ హెచ్ ఒ గా లోకేశ్వరం పోలీస్ స్టేషన్ బాధ్యతలు అప్పగించటం నేను జన్మలో మరువలేను అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనుస్ అలీ, ఎ. ఒ, సూపరింటెండెంట్స్ శ్రీనివాస్ , పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు విరాసత్ అలీ మరియు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటల బాల్యం ను బంధించిన సెల్ ఫోన్

**ఖానాపూర్ టౌన్ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్**

పిల్లలు అంటే ఆటలు ఆడాలి, అల్లరి చేయాలి, ఆటలలో గెలుపు



ఓటమి లను అనుభవించాలి. కానీ ఆటపాటలతో, స్నేహితులతో ఆనందంగా సాగవలసిన బాల్యంను సెల్ ఫోన్లు బంధిస్తున్నవి. సెల్ ఫోను బాల్యంను బంధించడమే కాకుండా యువతను చెడు దారి పట్టిస్తుంది. సెల్ ఫోన్ కు చిన్న పెద్ద అనే తేడా లేదు ఎవరిని పడితే వారిని తన వైపు ఆకర్షించుకుంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలకు సెల్ ఫోన్ చేతికి ఇవ్వనిదే అన్నం తినడం లేదు. సెల్ ఫోన్ వారి చేతి నుండి తీసుకుంటే గోల గోల చేస్తారు, ఫోన్ ఇచ్చేవరకు ఏడుస్తూనే ఉంటారు. అన్నం తినేటప్పుడు ఫోన్, పడుకునేటప్పుడు ఫోన్, తెల్లవారి లేచిన తర్వాత ఫోన్.ఇలా పిల్లలు ఫోన్ కు బానిసలైపోయినారు. పిల్లలకు ఆటల విలువ చెప్పి వారికి ఆటలాడిపించాలి లేకుంటే వారు ఫోన్ కు బానిసలై, మానసిక వికలాంగులై, ఎందుకు పనికిరాని వారుగా మారే ప్రమాదముంది. తల్లిదండ్రులు పిల్లలు ఎడల జాగ్రత్త వహించాలని, వీలైనంతవరకు పిల్లలు ఫోనుతో ఆడకుండా చూడాలని ప్రముఖ విద్యావేత్తలు, ఆరోగ్య సంబంధిత ప్రముఖులు, మానసిక నిపుణులు అంటున్నారు.

## నిర్మల్ కు నూతన సిఐ గా ప్రవీణ్ కుమార్

### - మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం సభ్యులు

**నిర్మల్ జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్‌కు నూతనంగా సి.ఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో సిఐ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.నిర్మల్ టౌన్ సిఐ తెలంగాణ ఏక్తా సొసైటీ సభ్యులందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.మీరు చేస్తున్న సేవా కార్యక్రమంలో నేను కూడా భాగస్వామ్యం అవుతాను, మీరు చేసే సేవా కార్యక్రమాలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఎప్పుడు మీరు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మేము కూడా ముందుగా ఉంటామని చెప్పారు.నిర్మల్లో బేధభావాలు లేకుండా హిందూ,ముస్లిం యువకులు రక్తదానం చేస్తూ ప్రజలను ఆదుకుంటున్నారు, అందరికీ సిఐ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజులపేట్ కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా , తెలంగాణ ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ , ఉపాధ్యక్షులు సాజిద్, జాయింట్ సెక్రెటరీ జుబేర్, నిర్మల్ మండల్ అధ్యక్షులు అమాన్, అజహర్, ఇమ్రాన్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపు చేపట్టాలని వినతి

**నిర్మల్ జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని వార్డుల అభివృద్ధికి నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరుతూ కౌన్సిలర్ తౌహీదుద్దీన్ రప్పూ ఆధ్వర్యంలో జిల్లా అదనపు పాలనాధికారి ఫైజాన్ అహ్మద్ కు వినతిపత్రం అందజేసారు. 15 వ ఆర్థిక సంఘ నిధులు నిర్మల్ బల్దియాకు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పెండింగ్ నిధులతో పాటు తాజా కేటాయింపు నిధులు సకాలంలో వచ్చేలా చూడాలని కోరారు. అదనపు పాలనాధికారి సానుకూలంగా స్పందించారు.నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు.

### హనుమాన్ ఆలయంలో

## భక్తుల ప్రత్యేక పూజలు

**నిర్మల్ జూన్ 29, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో పక్కన గల బోయవాడ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేపట్టి తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అన్నదాతలుగా సహకరించిన భక్తులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## మస్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని పదవి విరమణ... కన్నీటి పర్యంతమైన విద్యార్థులు

**ఖానాపూర్ రూరల్ జూన్ 29 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పాఠశాలలో



ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందుతున్న ఇర్రి నరేందర్ రెడ్డి పదవి విరమణ సన్మాన మహోత్సవమును పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ,పాఠశాల అభివృద్ధి కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గతంలో ఆయనతో కలిసి పనిచేసిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, జిల్లా ప్రముఖులు, మండల ప్రముఖులు హాజరై ప్రసంగించినారు. ప్రధాన ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడినారు. పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో, విహారయాత్రలతో, బంధుమిత్రులతో జీవితంను ఆనందంగా కొనసాగించాలని కోరినారు. మృదుస్వభావం, అందరితో స్నేహం చేసే వ్యక్తిత్వం, విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం పాటుపడే స్వభావం కలిగిన ఆయన పదవి విరమణ పొందుతున్నారంటే విద్యార్థిని విద్యార్థులు జీర్ణించుకోలేకపోయినారు. ఆయన పాఠశాలను విడిచి వెళుతుంటే కన్నీటి పర్యంతమైనారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్,అబ్దుల్ మజీద్,ఇనుముల స్వామి, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్, ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్, అంజయ్య, శంకర్, శ్రీనివాస్, మారుతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో అమరుడైన రాంటెంకి శ్రీకాంత్ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మార్పణ చేసుకున్న రాంటెంకి శ్రీకాంత్ అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరవరాదని నేతకాని మహార్ సంక్షేమ, సమన్వయ సంఘం నాయకులు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన రాంటెంకి శ్రీకాంత్ జయంతి వేడుకలను శనివారం మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీలోని అతని స్వగృహంలో తెలంగాణ నేతకాని మహార్ సంక్షేమ సంఘం, నేతకాని సమన్వయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంటెంకి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తమ ప్రాణాన్ని పణంగా పెట్టిన అమరుడు రాంటెంకి శ్రీకాంత్ పేరు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా, తను ఆశించిన ఆశయ సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని, అతని ఆశయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేతకాని మహార్ సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలాలి నరసయ్య, దాగం మల్లేష్, గోమాస రాజాం, జాడి బానయ్య, కామెర ప్రకాష్, గొల్ల రాజమల్లు, సోదారి తిరుపతి, రాంటెంకి వాసుదేవ్, కామెర శ్రీనివాస్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

